# లోతట్టు ప్రాంతాలు జలమయం

- వాన నీటితో నిండుకుండలా సరూర్‌నగర్ చెరువు
- చెరువు కింది కాలనీలను ముంచెత్తుతున్న వరద నీరు
- రోడ్లపై పారుతున్న డ్రైనేజీ
- దుర్వాసనతో ఇబ్బందులు



గడ్డిఅన్నారం డివిజన్ వివేకానందనగర్‌లో రోడ్డుపై పారుతున్న వరద

**ఎల్‌బీనగర్:** వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఎల్బీనగర్ నియోజకవర్గం లోని పలు కాలనీలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి నియోజ కవర్గంలోని లోతట్టు ప్రాంతాలు, కాలనీల్లోని ఖాళీ స్థలాల్లోకి నీరు చేరి చెరువును తలపిస్తుండగా, రోడ్లు కాలువలను తలపిస్తున్నాయి. పై కాలనీల నుంచి వస్తున్న వరదతో సరూర్‌నగర్ చెరువు నిం డుకుండలా మారింది.

- చెరువు నుంచి భారీగా వరద నీరు కిందకి వెళ్తుం డటంతో చెరువు కింద కాలనీలు, గడ్డిఅన్నారం డివిజన్ వివేకానందనగర్ తదితర కాలనీలు జలమయం అయ్యాయి.
- వర్షాలతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిం ది. పలు కాలనీల్లో మ్యాన్‌హోళ్లు పొంగి రోడ్లపై డ్రైనేజీ నీరు పారుతుండటంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దుర్వాసన వస్తుండ టంతో ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది.
- వాహదారులు, పాదచారులు అటుగా వెళ్లాలం టే భయభ్రాంతులకు గురువుతున్నారు.
- హస్తినాపురం రెడ్డి కాలనీ, సాగర్ ఎన్‌క్లేవ్, చం పాపేట మల్‌రెడ్డినగర్, లింగోజిగూడ అల్తాఫ్ నగర్, గ్రీన్‌పార్క్ కాలనీతో పాటు మరికొన్ని కాలనీలలో వరద తాకిడికి రోడ్లు నిండిపోయాయి.
- పలు కాలనీల్లో బాక్స్‌డ్రెయిన్ పనులు జరుగు తుండటంతో అటుగా వెళ్లే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, మ్యాన్‌హోళ్లు, విద్యుత్ స్తంభాల వద్దకు వెళ్లవద్దని అధికారులు సూచిస్తున్నారు.



వరద నీటితో చెరువులా మారిన హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణ

**చెరువును తలపిస్తున్న పాఠశాల ఆవరణ**

**హయత్‌నగర్:** సోమవారం రాత్రి నుంచి కురిసిన వర్షానికి హయత్‌నగర్‌లోని పల్లపు ప్రాంతాలు జల మయం అయ్యాయి, రోడ్లపైకి నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు శివారు కాలనీల రోడ్లు బురదమయంగా మారాయి. హయత్‌నగర్ ప్రభుత్వ పాఠశాల ఆవర ణలో వర్షం నీరు చేరి చెరువును తలపిస్తోంది. పాఠ శాలకు వెళ్లే ఐదుకు విద్యార్థులు చాలా ఇబ్బంది పడ్డారు. మంగళవారం సాయంత్రం వరకు కూడా అధికారులు నీటిని తొలగించక పోవడంతో బుధ వారం కూడా తమకు తిప్పలు తప్పేలా లేవని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

**మలక్‌పేట జోన్ పరిధిలో...**

**దిల్‌సుఖ్‌నగర్:** వర్షాలకు మలక్‌పేటజోన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలు, ప్రధాన రహదారులు జల మయమయ్యాయి. మంగళవారం వర్షానికి జోన్ పరిధిలోని కాలనీలలోని డ్రైనేజీలు రహదారు లపై ప్రవహించాయి. నల్గొండక్రాస్‌రోడ్డు, మలక్‌పే టగంజ్, మూసారాంబాగ్ చౌరస్తా, దిల్‌సుఖ్‌నగర్ లలో ట్రాఫిక్ స్తంభించింది. ఆగకుండా కురుస్తున్న వర్షాలకు జోన్‌పరిధిలోని మార్గదర్శికాలనీ,యాదవ నగర్, దిల్‌సుఖ్‌నగర్,మలక్‌పేట్, అక్బర్‌బాగ్, ఓల్డ్‌మలక్‌పేట్, మున్సిపల్ కాలనీ, పద్మనగర్, కాలడేరా, మలక్‌పేట్ రైల్వే బిడ్జి, అజంపుర, సైదా బాద్, సరూర్‌నగర్, ఆర్‌కేపురం, ఐఎస్‌సదన్ తది తర ప్రాంతాల్లోని కాలనీలు, బస్తీలు జలమయంగా మారాయి. మురుగునీరంతా రోడ్లపై పారుతోంది.



చంపాపేట డివిజన్ మల్‌రెడ్డినగర్ కాలనీలో వరదకు కొట్టుకుపోయిన రోడ్డు

## దిల్‌సుఖ్‌నగర్ నుంచి చాదర్‌ఘాట్ వరకు ట్రాఫిక్ జామ్

**చాదర్‌ఘాట్:** కురుస్తున్న భారీ వర్షాలకు దిల్‌సుఖ్‌న గర్ నుంచి చాదర్‌ఘాట్ బ్రిడ్జ్ వరకు ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారు. మంగళవారం రెండు కిలో మీటర్ల దూరం వెళ్లేందుకు రెండు గంటల సమయం పట్టిం దంటే ట్రాఫిక్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక పక్క రోడ్డుపై గుంతలు, ఇరుకు రోడ్లు దీంతో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను నియంత్రింస్తున్నా.. ఏపీ నుంచి వచ్చే వాహనాలతో రద్దీ పెరగటంతో కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.



నల్గొండ చౌరస్తాలో నిలిచిన ట్రాఫిక్

## తక్షణ సహాయక చర్యలు చేపట్టండి: ఎమ్మెల్యే

**చైతన్యపురి:** వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అధికారులను ఆదేశిం చారు. గడ్డి అన్నారం డివిజన్ వీవీనగర్‌లోని రహదా రులు వరద నీటితో నిండి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసు కున్న ఎమ్మెల్యే ఆ కాలనీలో మంగళవారం పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల వేసిన పైప్‌లైన్లలో చెత్త చేరి మూసుకుపోవ దంతో సరూర్‌నగర్ చెరువు ఔట్‌లెట్ నుంచి వచ్చిన వరదనీరు పొంగి రహదారులపై చేరిందన్నారు. పైప్ లైన్లలో చెత్తను తొలగించేందుకు వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. రెం డు మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నం దువల్ల అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భవాని ప్రవీణ్‌కు మార్, స్థానిక నాయకులు రమణారెడ్డి, విక్కి, శివ రాం, నిఖిల్, వర్షిత్, సాయి, కల్యాణ్ పాల్గొన్నారు.



వీవీనగర్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## మణిపూర్ అల్లర్లకు ప్రధాని బాధ్యత వహించాలి: చాడ

**హయత్‌నగర్:** మణిపూర్‌లో రెండువర్గాల మధ్య కేం ద్ర ప్రభుత్వం చిచ్చుపెట్టిందని, అక్కడ జరుగుతున్న అల్లర్లకు ప్రధాన మంత్రి మోదీ బాధ్యత వహించి రాజీనామా చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలను నిరసిస్తూ సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్ మండలాల సీపీఐ నాయకులు హయత్‌నగర్‌లోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ... దేశం లో మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా ప్రభు త్వం చోద్యం చూస్తోందని, సుందర ప్రదేశమైన మణిపూర్‌లో ఒక తెగ ప్రజలపై అఘాయిత్యాలు జరుగుతున్నా అవి బయటికి రాకుండా ప్రభుత్వం దాచిపెట్టిందని ఆరోపించారు. మూడు నెలల క్రితం జరిగిన అమానుష ఘటనపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం సిగ్గుచేటన్నారు. హయత్ నగర్ మండల కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్, నాయకులు హరిసింగ్‌నాయక్, వేణుగోపాల్, సక్రూ నాయక్ పాల్గొన్నారు.



హయత్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నేతలు

### శుభాకాంక్షలు



ఇటీవల కొత్తగా ఎల్‌బీనగర్ ఏసీపీగా నియ మితులైన జానకిరెడ్డిని ఆయన కార్యాలయం లో కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న అన్నపూర్ణ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మెంబర్స్ మంచుకొండ సురేందర్, ఇమ్మడి రమేష్, జగిని రమేశ్, ఎం.శ్రీనివాస్, టి.శ్రీనివాస్ తదితరులు – సాక్షి, సిటీబ్యూరో

### శ్రీవారి కల్యాణానికి ఘనంగా ఏర్పాట్లు

**సైదాబాద్:** ఐఎస్‌సదన్ డివిజన్ లక్ష్మీనగర్ కాల నీలోని భక్త సమాజంలో కొలువుదీరిన వేంకటేశ్వర స్వామి వారి కల్యాణానికి ఘనంగా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్టు ఆలయకమిటీ చైర్మన్ వైఎస్‌ఆర్ మూర్తి తెలిపారు. మంగళవారం ఆయన ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శ్రీవారి కల్యాణ వేడుకల బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరు లతో మాట్లాడుతూ, ఈనెల 29న శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు. ఆ రోజు ఉదయం సుప్రభాతం తో ప్రత్యేక పూజలు ప్రారంభమవుతాయన్నారు. భానుప్రసాద్, ఓఎస్‌ఆర్ మూర్తి, రంగారావు, ప్రసా దరావు, వేదుల కనకదుర్గ పాల్గొన్నారు.

## వరద కాలువల నిర్మాణానికి కృషి: వంగ

**చంపాపేట:** చంపాపేట డివిజన్ పరిధిలోని సాయిన గర్, రెడ్డి కాలనీలలో ప్రత్యేక వరదనీటి కాలువల నిర్మాణానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్థానిక డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్‌రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. మంగళవారం అయన వరద ముంపునకు గురైన సాయినగర్, రెడ్డి కాలనీల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా అయన కాలనీవాసులతో మాట్లాడు తూ...త్వరలో చంపాపేట చౌరస్తాలోని డీమార్ట్ నుం చి రెడ్డి కాలనీలోని రోడ్ నెం 02 వరకు, అదేవిధంగా సాయినగర్ కాలనీలో ప్రత్యేక వరదనీటి కాలువలు ఏర్పాటుకు ప్రతి పాదనలు సిద్ధం చేశామన్నారు. సర్కిల్ ఏఈ సురేష్, కాలనీవాసులు కృష్ణయ్య, శ్రీకాంత్‌రెడ్డి, పెంటయ్యగౌడ్, యాదయ్య, రాములు, శ్యాంసుందర్, వెంకటేష్ పాల్గొన్నారు.



సాయినగర్ కాలనీ వాసులతో మాట్లాడుతున్న వంగ మధుసూదన్‌రెడ్డి

### అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

**నాగోలు:** బోనాల సందర్భంగా నాగోలు గౌడ్ సం ఘం ఆధ్వర్యంలో మహంకాళి పోచమ్మ, కట్టమైసమ్మ అమ్మవార్లకు మంగళవారం కల్లు సాక పెట్టి పూజలు చేశారు. నాగోలు గీత సహకర సంఘం అధ్యక్షుడు రావుల రాజుగౌడ్, వెంకటేశ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గణేష్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

### వర్షాలకు కూలిన నాలా ప్రహరీ

**సైదాబాద్:** రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శంకేశ్వరబజార్ వద్ద నాలా ప్రహరీ కూలింది. సైదాబాద్ డివిజన్ శంకేశ్వరబజార్ చౌరస్తా వద్ద సాయిరాం కాలనీకి ఆనుకొని ఉండే నాలా గోడ మంగళవారం ఉదయం పాక్షికంగా కూలింది. భారీ వర్షాలు పడితే నాలా నిండి తమ ఇళ్లలోకి వరదనీరు చేరుకుంటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న సైదాబాద్ కార్పొ రేటర్, జీహెచ్‌ఎంసీ అధికారులు, బీజేపీ నాయ కులతో కలిసి అక్కడికి చేరుకొని నాలా ప్రహరీని పరిశీలించారు. ఆందోళన చెందవద్దని కూలిన గోడ లను పునర్నిర్మిస్తామని వారు స్థానికులకు హామీ ఇచ్చారు. వెంటనే కూలిన చోట గోడను నిర్మిం చాలని ఆమె అధికారులను ఆదేశించారు.

## రహదారులపై నీరు నిలువకుండా చర్యలు



సింగరేణి కాలనీలో మరమ్మతు పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ శ్వేతామధుకర్‌రెడ్డి

**సైదాబాద్:** ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నం దు వల్ల అన్ని ప్రభుత్వ శాఖలు అధికారులు, సిబ్బం దితో పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఐఎ స్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్ రెడ్డి కోరారు. మంగళవారం డివిజన్ పరిధిలో పలు లోతట్టు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటించి పరిస్థితు లను పరిశీలించారు. సింగరేణి ఆఫీసర్స్ కాలనీలోని అంతర్గత రహదారులపై వర్షపునీరు నిలిచి ఉండ టాన్ని కార్పొరేటర్ గుర్తించారు. వెంటనే అక్కడికి జీహెచ్‌ఎంసీ మాన్‌సూన్ సిబ్బంది, ఎస్ఎన్‌డీపీ సిబ్బందిని రప్పించారు. వర్షపునీరు సాఫీగా డ్రైనేజీ ల్లోకి వెళ్లేలా దగ్గరుండి మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఐఎస్‌స దన్‌లోని కాలనీలు, బస్తీలలో రహదారులపై వర్షపు నీరు నిలువకుండా తగిన చర్యలు తీసుకుంటాన్నామ న్నారు. వర్షాల వలను డివిజన్‌లో ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే తనకు సమాచారమిస్తే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని కార్పొరేటర్ తెలిపారు.

## సీపీఆర్ చేసి మహిళ ప్రాణం కాపాడిన పోలీసులు

**హస్తినాపురం:** కుటుంబ గొడవలు తట్టుకోలేక ఉరే సుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళ ప్రాణాన్ని వనస్థలిపురం పోలీసులు సీపీఆర్ చేసి కాపాడారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ దేప జలేంధ ర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వైదేహినగర్ నివాసి ఉమాదేవి (29) కుటుంబ గొడవలతో మనస్తాపం చెంది సోమవారం రాత్రి ఇంట్లోని గదిలోకి వెళ్లి తలుపు వేసుకొని ఉరేసుకుంది. వెంటనే ఆమె తల్లి సుగుణమ్మ 100 నంబర్‌కు డయల్ చేయగా, మొబైల్ -1 వాహనం ఇన్‌చార్జి ఏఎస్ఐ సురేందర్‌రెడ్డి , డ్రైవర్ రాములు వెళ్లి తలుపు పగులగొట్టి ఉరేసుకున్న ఉమాదేవిని కిందికి దిం చారు. అప్పటికే ఆమె స్పృహ కోల్పోవడంతో వెం టనే పోలీసులు సీపీఆర్ చేసి ఆస్పత్రికి తరలించారు. మహిళను రక్షించిన సురేందర్‌రెడ్డి, రాములను ఏసీపీ భీంరెడ్డి, సీఐ జలేంధర్‌రెడ్డి అభినందించారు.

### అక్రమ నిర్మాణాలతోనే ఇబ్బందులు

**మన్సూరాబాద్:** జాతీయ రహదారిలో చింతలకుంట చెక్‌పోస్ట్ వద్ద వాణిజ్య సముదాయాల నిర్మాణదా రులు రోడ్డు ఫుట్‌పాత్‌ను ఆక్రమించి చేపట్టిన నిర్మా ణాలతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మన్సూరా బాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. చిన్నపాటి వర్షానికే చింతలకుంట చెక్‌పోస్ట్ వద్ద జాతీయ రహదారిపై వరదనీరు నిలిచిపోతుండటం తో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కార్పొరేటర్ మంగళవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసు కుంటామని ఆయన తెలిపారు. ఈఈ రమేష్‌బాబు, ఏఈ స్వప్న,వర్క్ ఇన్‌స్పెక్టర్ సీతారామ్ పాల్గొన్నారు.

**సిరిధాన్యాలతో ఆరోగ్యం పదిలం..**

మన్సూరాబాద్ పెద్దచెరువు ప్రాంగణంలో నయా మిల్లెట్స్ ఏర్పాటు చేసిన సిరి ధాన్యాల టిఫిన్స్‌ను కా ర్పొరేటర్ నర్సింహారెడ్డి వాకర్స్‌కు, యోగా సాధ కు లకు మంగళవారం ఉచితంగా అందజేశారు. నయా మిల్లెట్స్ ప్రతినిధులు అమర్, రఘు, శ్రీకాంత్, యోగా గురువు భరత్‌భూషణ్ పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలి

**సైదాబాద్:** పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువత అందరూ తప్పనిసరిగా ఓటరుగా తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సైదాబాద్ డివి జన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణారవీందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం సైదాబాద్ డివిజన్ సాయిరాం కాలనీలో జీహెచ్‌ఎంసీ మలక్‌పేట సర్కి ల్-6 అధికారులు ఓటింగ్ ప్రక్రియపై ఏర్పాటు చేసిన అవగాహన కేంద్రాన్ని కార్పొరేటర్ సందర్శిం చారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్, వీవీ ప్యాడ్‌ల పని తీరును జీహెచ్‌ఎంసీ సిబ్బంది వారికి వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటింగ్ ప్రక్రియపై అవ గాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ఈవీఎం మిషన్ పనితీరును పరిశీలిస్తున్న కార్పొరేటర్

### క్లుప్తంగా

#### సరూర్‌నగర్ రైతుబజార్‌తో యూబీఐ ఒప్పందం



**సాక్షి,సిటీబ్యూరో:** యూనియన్ బ్యాంక్ కోఠి రీజనల్ కార్యాలయం ఆధ్వర్యంలో మంగళ వారం సరూర్‌నగర్ రైతుబజార్‌లో రైతులకు బ్యాంక్‌పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు బ్యాంక్ డిప్యూటీ రీజనల్ హెడ్ ఎస్ రఘునాత్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పలువురికి బ్యాంక్ ఖాతాలను ఇచ్చారు. అదే విధంగా బ్యాంకింగ్ సేవలు అందించేందుకు సరూర్‌నగర్ రైతుబజార్‌తో యూనియన్ బ్యాంక్‌తో ఒప్పందం చేసుకుంది.

#### ప్రధాని రాజీనామా చేయాలి: సీపీఎం

**దిల్‌సుఖ్‌నగర్:** మణిపూర్ రాష్ట్రంలో జరుగు తున్న మారణ హోమానికి బాధ్యత వహిస్తూ ప్రధాన మంత్రి తన పదవికి రాజీనామా చేయాలని సీపీఎం పార్టీ సరూర్‌నగర్ సర్కిల్ కార్యవర్గ సభ్యుడు ఎం. గోపీనాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం మణిపూర్‌లో ఆదివాసి తెగలపై అఘాయిత్యాలను నిరసిస్తూ ఆర్‌కే పురం డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌లో సీపీఎం ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఎం సరూర్‌గర్ సర్కిల్ కార్యదర్శి వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు కట్ట శ్రీనివాస్, సీనియర్ నాయకులు కాళ్ల జంగయ్య, సీఐ టీయూ నాయకులు వీరయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

#### పోలీసులకు తప్పడు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు: సీఐ

**హస్తినాపురం:** తప్పుడు సమాచారం ఇచ్చి పోలీసులను తప్పుదోవ పట్టించే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని వనస్థలి పురం ఇన్‌స్పెక్టర్ దేవ జలేంధర్‌రెడ్డి హెచ్చరిం చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, కొందరు నం.100కు డయల్ చేసి తప్పుడు ఫిర్యాదు చేస్తున్నారని, పోలీసుల విలువైన సమయం వృథా కావడంతో పాటు అసలైన వారికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఏడాదిన్న వయస్సు గల తన కుమారుడు నిరంజన్‌ను గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని అఖిల అనే మహిళ ఈనెల 23న 100కు డయల్ చేసి ఫిర్యాదు చేసిందన్నారు. వనస్థలిపురం పోలీసులు వెం టనే సాంకేతిక ఆధారాలతో బాలుడు ఎక్కడ ఉన్నాడనేది గుర్తించి, అతడిని తల్లికి అప్పగిం చారన్నారు. అనంతరం ఫిర్యాదీని విచారిం చగా, కుటుంబ కలహాల నేపథ్యంలో తన భర్తే.. బాబును దిల్‌సుఖ్‌నగర్‌లోని శాలివాహ ననగర్‌కు తీసుకెళ్లాడని, ఈ విషయం తెలిసి కూడా కావాలనే తప్పుడు ఫిర్యాదు చేసిందని తేలిందన్నారు. దీంతో ఆమెను మందలించి వది లేశామన్నారు.

#### ఘనంగా ఘటాల ఊరేగింపు



**మలక్‌పేట:** మూసారంబాగ్ డివిజన్ సలీంనగ ర్‌లో సోమవారం సాయంత్రం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ చెకోలేకర్ శ్రీని వాస్ ఆధ్వర్యంలో బోనాలు పండుగ సందర్భం గా ఘటాలు, ఫలహారపుబండ్ల ఊరేగింపు నిర్వ హించారు. పోతరాజు విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, డప్పు చప్పుళ్లు, తీన్మార్ డాన్సులతో సందడిగా కొనసాగింది. స్థానిక పార్కులోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చి, అమ్మవారికి ఘటాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మహేష్ ,యాదిలాల్, కృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

#### బైక్ డివైడర్‌ను ఢీకొని యువకుడి మృతి

**నాగోలు:** రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన ఘటన ఎల్‌బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. ఎల్‌బీనగర్ పోలీసుల కథనం ప్రకారం.. బీహార్ రాష్ట్రానికి చెందిన మనీష్‌కుమార్(22)ఎల్‌బీనగర్‌లోని శివగంగా కాలనీలో దర్బార్ బార్‌లో పని చేస్తు న్నాడు. మంగళవారం ఉదయం ఇతను ఎల్‌బీన గర్ చౌరస్తా నుంచి సిరీస్ రోడ్‌కు ద్విచక్ర వాహ నంపై బయలుదేరాడు. మార్గంమధ్యలో ఎల్‌బీ నగర్ చట్నీస్ హోటల్ వద్ద యు టర్న్ తీసుకుం టూ ప్రమాదవశాత్తూ డివైడర్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మనీష్‌కు మార్ అక్కడికక్కడే మృతి చెందాడు. దర్బార్ బార్ క్యాషియర్ కాటమయ్య ఎల్బీనగర్ పోలీసులు ఫిర్యాదు చేయగా, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

#### డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి

**దిల్‌సుఖ్‌నగర్:** ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో డ్రైనేజీలు, మ్యాన్‌హోళ్లు పూర్తిగా ధ్వంసమైనా అధికారులు పట్టించుకో వడం లేదని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ సీనియర్ చిలుక ఉపేందర్‌రెడ్డి, డివిజన్ అధ్య క్షుడు పున్న గణేష్‌నేత అన్నారు. కొన్నిరోజు లుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆర్‌కేపురం డివిజన్‌లో పొంగి పొర్లుతున్న డ్రైనేజీలను, దెబ్బతిన్న మ్యాన్‌హోళ్లను పలువురు కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అధికా రులు వెంటనే డ్రైనేజీ, మ్యాన్‌హోళ్ల సమస్యను పరిష్కరించాలని వారు కోరారు.